

2లో

జిఎంఆర్ ఫౌండేషన్ సేవలు అద్భుతం



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 08-1-2026 | పేజీలు : 10






## గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ

# కార్యదర్శుల పాత్ర కీలకం

- ఆర్థిక క్రమశిక్షణతో వచ్చే పంచాయతీ నిధులతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలి
- పంచాయితీ పన్నువసూలలో లక్ష్యలు సాధించాలి
- గ్రామాల్లో ఈనెల 8 నుంచి 11 వరకు పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్

2లో

- సర్పంచులకు- వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ పాలనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ
- గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్
- ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కీలక ఆదేశాలు.




## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై

# వీడియో కాన్ఫరెన్స్

- వార్డువారీ ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సూచనలు
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుముదిని

2లో



## ప్రతి వాహన దారులు రోడ్డు భద్రతా నియమావళి పాటించాలి: ఎస్ఐ మహేష్

సిర్గాపూర్ జనవరి 07(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్థలో ఎస్ఐ మహేష్ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ....ప్రతి ఒక్క పౌరుడు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక శివాజీ చౌరస్థలో ప్రజలకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ రోజు రోడ్డు నియమ నిబంధ నలు పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రజలు, వాహనదారులు, డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. డ్రైవర్లు, వాహన దారులు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లను ఉప యోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలం లో మంచు కారణంగా ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎస్ఐ-2 నారాయణ, సిబ్బంది రఫీఖ్, సీతారాం, లక్ష్మకాంత్, ప్రశాంత్, రాధిక పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపాలిటీ వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం రాష్ట్ర నేత పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ జనవరి 7( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని కాంగ్రెస్ రాష్ట్ర నేత ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.బుధువారం 5 వ వార్డ్ రెహ్మాన్ కాలనీ పక్కన మైథప్ పటేల్ కాలనీలో మోరి సీసీ రోడ్డు సమస్యలను కరెంటు సమస్యలను వారికి వివరించిన కాలనీవాసులు నాయకులు ఆయనకు వివరించారు. అనంతరం రాష్ట్ర నేత పట్లోల చంద్రశేఖర్ రెడ్డి సమస్యలను విని పరిష్కరిస్తానని తెలిపారు. ఉన్నతాధికారులతో సమస్యల ను పరిష్కరించాలని చరవాణి ద్వారతెలిపారు. ఈకార్యక్రమం లో కాలనీ వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 07: గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయ తీ కార్యదర్శుల పాత్ర కీలకం కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి అధికారు లు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధి లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

పారిశుద్ధంపై ఈ నెల 8 నుంచి 11 వరకు స్పెషల్ ట్రైన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ సర్పంచులుగా వార్డు మెంబర్లుగా బాధ్యతలు చేపట్టిన వారికి గ్రామపంచా యతీ చట్టం, గ్రామాల అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమా లు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలు ప్రజల నుండి ఆస్తి పన్ను (ఇంటి పన్ను), లైసెన్స్ ఫీజు,బిల్డింగ్ పర్మిషన్ ఫీజు,తై బజార్ ఫీజు వంటివి వసూలు చేయడంలో లక్ష్యలను సాధించాలని సూచించారు. గ్రామపంచాయతీ యాక్టుపై నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు స్పష్టమైన అవగాహనపై పంచాయతీ కార్యదర్శులు గైడ్ చేయాల న్నారు. గ్రామాలలో బాల కార్మికులు , బాల్యవివాహాల, నిర్మూలన ధ్యేయంగా పనిచే యాలన్నారు.మూఢ నమ్మకాలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు, కుల దృవీకరణ పత్రాలు జారీ విషయంలో పారదర్శకత అవసరమని వివరించారు, వికలాంగులకు, విడోలకు పింఛన్ మంజూరు విషయంలో అర్హత గల లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు, చాలామంది వికలాంగులు సదరం సర్టిఫిట్ పొందే విషయంలో ఇబ్బందులకు గురి అవుతు న్నారని వారికి సహాయ సహకారాలు అందించా లన్నారు. దారిద్యరేఖకు దిగువన ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకం వేగంగా జరిగే విధంగా చూడాలన్నారు. భర్తను కోల్పోయి విడోగా ఉన్న మహిళలకు భారత ప్రభుత్వం ద్వారా 20,000 ఆర్థిక సహాయం పొందే పథకానికి సంబంధించి నిధులు ఉన్నాయని దీనికి సంబంధించి విడోలకు సహాయం అందించాల న్నారు .గ్రామాలలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపడతామ ని పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలు పచ్చదనంతో కలకలాడాలంటే మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. గ్రామాలు పారిశుద్ధ్యం పచ్చదనంతో కళకళలాడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్

**సంగారెడ్డి, జనవరి 7, ప్రజా జ్యోతిని ప్రతినిధి :-** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షంచా రు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 లోని సవరించిన సెక్షన్ 195ఉఎ ప్రకారం వార్డువారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12 న తప్పనిసరిగా ప్రచురించాలని సూచించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని 'టిఉపోల్లో' అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను ఆయా వార్డులలోని పోలింగ్ స్టేషన్ల వద్ద స్పష్టంగా ప్రచురించాలని తెలిపారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయా విషయాలపై కమిషనర్ తగిన సూచనలు, మార్గదర్శకాలను అందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిఎం ఆర్ ఫౌండేషన్ సేవలు మహో అద్భుతం

## మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసల జల్లు

నారాయణఖేడ్ జనవరి 7( ప్రజా జ్యోతి) మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, సంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లను హైదరాబాదులోని కోకాపేట్ లోని తన సగృహం లో మర్యాదపూర్వకంగ కలిసి శాలువాతో గుఱ్ఱపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించరు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ..... జిఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పేద ప్రజలకు అందిస్తున్న సేవలు మహా అద్భుతంగ ఉన్నాయని తెలిపారు. నారాయణఖేడ్ రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం,రానున్న రోజుల కార్యాచరణ, ప్రజాసేవలో జి యం ఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల పై విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ కీలక భేటీ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసిందన్నారు. గుఱ్ఱపు మచ్చేందర్ సామాజిక సేవలు,ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను హరీష్ రావు అభినందించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందోల్ సంగారెడ్డి, మొట్లాకుంట నర్సిములు, బి ఆర్ ఎస్ పార్టీ ఉపఅద్యక్షులు కర్ణం రాజు, లింగామయ్య, భదర్గమ లింగామ య్య, ఎర్ర నర్సిములు,ఎర్ర శ్రీశైలం, జంగం రుద్రయ్య స్వామి,పాలడుగు పండరి,పుట్టి శివన్న,పుట్టి విట్టల్,చాకలి నర్సిములు పెద్దనోళ్ల మల్లేష్,బేగరి మానేప్ప పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి డీఎస్పీ ప్రసన్నకుమార్

అల్లాదుర్గం జనవరి 07 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు తదితర వాటిపై బుధవారం అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు, రోడ్డు భద్రత పై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భద్రత నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని, అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చున్నారు. అధిక వేగంతో వాహనాలు నడప రాదని, రోడ్డుపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అదే మనకు శ్రీరామరక్షణ పేర్కొన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయరాదని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు చదువుతోపాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్, ప్రిన్సిపాల్ సత్తయ్య, ఏఎస్ఐ గాలయ్య, అధ్యాపకులు నరసింహారెడ్డి, శివకుమార్, రవికుమార్ పాటు విద్యార్థులు తదితరులున్నారు.

## మహిళల సంక్షమమే లక్ష్యంగా కృషి చేస్తా సర్పంచ్ దేవన్న గారి శేఖర్

### శాలువాలతో సర్పంచ్ ను పాలక వర్గాన్ని సన్మానించిన అంగన్వాడీలు



కొల్చారం (ప్రజాజ్యోతి) మహిళల సంక్షమమే లక్ష్యంగా గ్రామభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ దేవన్న గారి శేఖర్ అన్నారు. బుధవారం కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ను పాలక వర్గాన్ని అంగన్వాడీ టీచర్ లు ఆశావర్కర్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొరంపల్లి రాణి గోపి,వార్డ్ సభ్యులు ఎండుగుల కృష్ణ,చాకలి భాగేష్, ఎర్రోళ్ల సంపూర్ణ, చింతల బాలమణి, చింతల లక్ష్మ, సాతెల్లి శేకులు, నేరల్ల సత్యనారాయణ, వనమాల రాణి, కొత్త యాదయ్య,బేగరి ప్రవీణ్, గడ్డం హేమలత, కారోబార్ ప్రభాకర్, అంగన్వాడీలు నీరజ, మేఘమాల, మంజుల, స్వరూప, తదితరులు ఉన్నారు

# చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడుద్దాం

తెలంగాణ రజాకాలతో పోరాడిన వీర వనిత

## క్రీడలు ఆరోగ్యానికి అవసరం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,

రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 7 చాకలి ఐలమ్మ రజాకాలతో పోరాడి తెలంగాణ పౌరుషాన్ని చాటిందని ఆమె అడుగుజాడల్లో మనమంతా స్ఫూర్తిని పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు అన్నారు ఆయన రామాయంపేట పట్టణంలోని మెదక్ రోడ్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ పోరాట వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన ఒక మహిళ ఆనాటి రజాకార గుండాలను ఎదుర్కొని భయపడే వారి కందిరికి ధైర్యం ఇచ్చిందన్నారు అంతకుముందు 8 రోజులుగా కొనసాగుతున్న ఆర్ పి ఎల్ క్రికెట్ పోటీలను




ఆయన బ్యాట్ తో బంతిని కొట్టి ప్రారంభించారు ఆటలు ఆరోగ్యకరమని ఆటలను ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు శివ జ్యోతి స్పోర్ట్స్ అండ్ ఫుట్బాల్ అకాడమీ ఈనెల 20 నుండి ప్రారంభించనున్న ఇంటర్ డిస్టిక్ రామాయంపేట క్రీడాకారులకు అవసరమైన దుస్తులు షూలు బహుమతులు ఫుట్బాల్ బంతులకు సహకరిస్తానని పోర్ట్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఇచ్చిన వినతిపత్రం స్వీకరించి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సుప్రభాత రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి కాంగ్రెస్ నాయకుడు రమేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకుడు సరాపు యాదగిరి వివిధ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు గ జవాడ నాగరాజు దేమి యాదగిరి చిలుక గంగాధర్ దేవుని రాజు అల్లాడి వెంకటేష్ సుందర్ సింగ్ శివకుమార్ రజక సంఘం నాయకులు ఆర్పిఎల్ నిర్వాహకులు బసనపల్లి మల్లేశం ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యం.





ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ - థింక్ బిఫోర్ యు క్లిక్.

ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి సైబర్ నేరల పై అవగాహనా కల్పించాలి.

జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 07: సైబర్ జాగ్రూకత దివస్‌ను పురస్కరించుకొని ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన ప్రచారం కింద, ఈ వారపు థీమ్ "మహిళల రక్షణ ఉ పిల్లల సంరక్షణ" ఆధారంగా, విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగిందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరయిన అదనపు ఎస్పీ మాట్లాడుతూ డేటింగ్ యాప్‌ల ద్వారా జరిగే మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాల్కింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై వీడియోల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, వాటి వల్ల బాధితులకు కలిగే ఆర్థిక నష్టాలను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.అలాగే మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు ు ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ స్టాల్కింగ్, బ్లాక్‌మెయిల్, డిజిటల్ దుర్వినియోగం వంటి అంశాలపై భయం లేకుండా, ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు యువత సైబర్ మోసాలకు సులభంగా బలవుతున్నారని పేర్కొన్నారు. డేటింగ్ యాప్‌లు, సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని నమ్మకం పొందిన అనంతరం మోసాలకు పాల్పడుతున్న ఘటనలు అధికంగా జరుగుతున్నాయని, అపరిచితులపై వెంటనే నమ్మకం పెట్టుకోవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి తాను తెలుసుకున్న సైబర్ భద్రతా సమాచారాన్ని కనీసం ముగ్గురు స్నేహితులకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఎఎవతీఎతీఱఎవ.ర్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమయానికి ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైబర్ నేరాల నివారణపై ప్రతిజ్ఞ చేయించి, సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, బాధ్యతాయుత మైన డిజిటల్ పౌరులుగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు.సైబర్ అవగాహన క్విజ్ పోటీలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సయ్యద్, సతీష్, సాయి కిరణ్, స్వప్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్య సూత్రాలపై అవగాహన

అల్లాదుర్గం జనవరి 07 (ప్రజాజ్యోతి) విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అల్లాదుర్గం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. అల్లాదుర్గం పీహెచ్సీ వైద్యులు విద్యార్థినులకు రక్త పరీక్షలు చేసి, శరీరంలో హిమోగ్లోబిన్ శాతాన్ని లెక్కించారు. రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంఈఓ లక్ష్మణ్, స్వప్న, వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు.

## మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గం.
## అధ్యక్షుడిగా నరసింహారెడ్డి



అల్లాదుర్గం జనవరి 07 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్ రావు, ఆధ్వర్యంలో సర్పంచ్ ఫోరం ఎన్నికలు నిర్వహించారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్,( అల్లాదుర్గం), ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ గడి పెద్దాపూర్), కోశాధికారి గా మాన్యా నాయక్ (గొల్ల కుంట తండా) ఉప కార్యదర్శిగా పంకిడి రేణుక (కాగితంపల్లి) గౌరవ సభ్యులుగా, కవిత విటల్ ((ముప్పారం), రమ్య భూమి రెడ్డి (మందాపూర్), గోపాల్ రెడ్డి (రాంపూర్) శ్రీనివాస్ రెడ్డి (వెంకట్రావుపేట), శంకర్ నాయక్ (ఐబి తాండ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మహిళ టీచర్ ఒత్తిడి వాళ్ల మేము ఆలా చెప్పాం: విద్యార్థులు

సిర్గాపూర్ జనవరి 07(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిష్యత్ పాఠశాలలో బుధవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ... మంగళవారం జరిగిన సంఘటన సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మహిళ టీచరు ఒత్తిడి చేయడం వల్లనే తమ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పై మహా న్యూస్ మీడియా ఛానల్ ఎదుట మంగళవారం నాడు ఆరోపణలు చేశామని సిర్గాపూర్ హైస్కూల్ కి చెందిన (హాస్టల్) విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ...స్పష్టం చేశారు. మహిళా టీచర్, ఇంచార్జ్ హెచ్ఎం మధ్య పాత గొడవలను ఆమె మాతో లేని పోనీ కల్పించి సమస్యగా సృష్టించారని చెప్పారు. ఇన్చార్జ్ హెచ్ఎం తమకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని ఇదంతా మహిళ టీచర్ చెప్పినట్టే చెప్పమని విద్యార్థులు వివరించారు.

# నల్గొండ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లిన బి.చంద్రశేఖర్‌కు ఘనంగా ఆత్మీయ సత్కారం





## బదిలీపై వెళ్తున్న అధికారులకు జిల్లా యంత్రాంగం వీడ్కోలు సన్మానం

సంగారెడ్డి, జనవరి 07 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందిన బి.చంద్రశేఖర్ నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ కావడంతో జిల్లా యంత్రాంగం ఆయనకు బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్ఓ) ఖాసీం బేగ్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావులను కూడా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో వీరందరూ కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, చంద్రశేఖర్ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం సాధిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. అలాగే డీవైఎస్ఓ ఖాసీం బేగ్, అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ.. బి.చంద్రశేఖర్ తన పరిపాలనా జీవితంలో క్రమశిక్షణ, సమన్వయం, ప్రజాప్రయోజ నాల పట్ల నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నా రు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం ఆయన ప్రత్యేకతగా గుర్తింపు పొందదారని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ జిల్లాతో తనకు ఎంతో అనుబంధం ఏర్పడిందని, ఎన్నో మధుర జ్ఞాపకాలు జిల్లాతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో జిల్లా ప్రజలకు సేవలందించగలిగానని, అధికారు లతో కలిసి పనిచేస్తూ ఎంతో నేర్చుకున్నానని అన్నారు.అడిషనల్ కలెక్టర్లు పాండు, మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెల్లో పెట్టి చూసుకుంటా





## ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం జర్నలిస్ట్ ల సంక్షమమే నా ధ్యేయం

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 07 : ప్రతి ఒక్కరిని నా గుండెల్లో పెట్టి చూసుకుంటా జర్నలిస్ట్ ల సంక్షమమే నా ధ్యేయంగా పనిచేస్తున్నానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. బుధవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 34 ముప్పై నాలుగు మంది జర్నలిస్ట్ లకు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఇళ్ల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ బాధలు నాకు తెలుసునని మీకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన నేనున్నానని భరోసా నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ను జర్నలిస్ట్ లు ఘనంగా సన్మానించారు. ముందుగా ఎమ్మెల్యే కలెక్టరేట్ వద్ద ఓ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలుసుకు న్న జర్నలిస్ట్ లు కలెక్టరేట్ వద్ద కు వెళ్లి భారీ బైక్ ర్యాలీ తో క్యాంప్ కార్యాలయానికి తీసుకు వచ్చారు. ఆ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,బొజ్జ పవన్, గంగాధర్, రాగి అశోక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బొందుగుల నాగరాజు,సీనియర్ జర్నలిస్ట్ లు రామకృష్ణ గౌడ్, నాగరాజు శర్మ, సుదం రాజశేఖర్, రియాజ్, గోపాల్ గౌడ్, సంఘామేశ్వర్, మురళి, ఆంజనే యులు, శ్రీనివాస్ చారి, రాజగౌడ్, శ్రీహరి, శ్రీనివాస్, రమేష్, సురేందర్ రెడ్డి, రహమత్, రఘు, జైపాల్ రెడ్డి, సిద్దిరాంరెడ్డి, శ్యామ్, రాద్వలక్ష్మణ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.



## జాడి మల్కాపూర్, పర్వతాపూర్ పాఠశాలలు జిల్లా అధికారుల బృందం తనిఖీ.

జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ మొగడంపల్లి మండల్ జాడి మల్కాపూర్ మరియు పర్వతపూర్ ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు బుధవారం జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనశీ, టాయిలెట్స్ ,పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, తరగతి టీ ఎల్ ఎమ్, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు సామర్థ్యల ఆధారంగా మరియు టీచర్ హ్యాండ్ బుక్ ఉపయోగిస్తూ బోధించాలని, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాండు , ఆనంద్ ,పాఠశాల ఉపాధ్యాయులు కిషన్ పాల్గొనడం జరిగింది.

## పేదల ఆరోగ్యానికి 'ప్రజా ప్రభుత్వం' భరోసా

## నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పేద ప్రజల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 174 మంది లబ్ధిదారులకు 70,13,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ సహాయం వేగంగా, పారదర్శకంగా అందుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం ఈ నిధులను భారీగా పెంచడం జరిగిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వైద్య సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదవాడి ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, సంక్షమ పథకాలు నేరుగా ప్రజలకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# NH-65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

### డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం





సంగారెడ్డి, జనవరి 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :7 జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి(65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించ డంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులకు ఘన సన్మానం

### మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్ష పదవికి సంధ్యా రామకృష్ణారావు ఎన్నిక

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీతో ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 7 వెల్దుర్తి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై, మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మంగల్పర్తి సర్పంచ్ బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావును ప్రత్యేకంగా సన్మానించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నాయకులందరూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం లబ్ధిదారులకు రూ.4,84,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి, పేదల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని తెలియజేశారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 174 మంది లబ్ధిదారులకు రూ.70 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజల సంక్షమమే లక్ష్యంగా పనిచేస్తూ, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, తలారి మల్లేష్, గ్రామ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### రవి గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ కల్హేర్.



కల్హే ర్. 7. జనవరి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ కల్హే ర్ సబ్ఇనిస్పెక్టర్ రవి గౌడ్ ప్రాణానికి భద్రత మొదటి ఆయుధం హెల్మెట్ కచ్చితంగా అమలు చేయాలి కుటుంబంకు కుటుంబం యొక్క మేలు కోరే ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ వాడకం ఒక నియమంగా పాటించాలి

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నేడు మాసంపల్లి, గ్రామంలోని యక్సు రోడ్డు, జాతీయ రహదారి(161)పై వాహన చోదకులకు ప్రయాణంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు నిబంధనలు అతిక్రమించి రహదారులపై ప్రయాణిస్తే చర్యలు తప్పవు. వాహనంపై ప్రయాణించే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ్యం సేవించి వాహనం నడపరాదు. ట్రిపుల్ రైడింగ్ చేయరాదు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉంచుకోవడంతో పాటు జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వస్తే తాము గస్తీ సమయంలో పట్టుకొని కేసులు నమోదు చేస్తాం. వాహనదారులను పై అన్నిటిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . స్వచ్ఛంద సంస్థలు ద్విచక్ర వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.



## శంకర్ తండాలో మంచినీటి సమస్య పరిష్కారం

### సర్పంచ్ కేతావత్ లక్ష్మ దుర్గా నాయక్ చొరవ

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 07:** శివ్వంపేట మండలంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యపై తండావాసులు సర్పంచ్ కేతావత్ లక్ష్మ దుర్గా నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచ్ సుమారు రూ.30 వేల వ్యయంతో బోర్ మోటార్ స్టార్టర్,పైప్,కేబుల్‌లను అందజేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించారు.అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కేతావత్ లక్ష్మ దుర్గా నాయక్‌కు తండావాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భీమ్లా తండా మాజీ ఉపసర్పంచ్ బానోత్ విట్టల్ నాయక్,పాతులోత్ రవి,భాస్కర్,మాలోత్ జైల్ సింగ్,కేతావత్ వినేష్,మాలోత్ నర్సింగ్,దేవేందర్,శ్రీ సేవలాల్‌ఉజగదాంబ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కింద రబీ వరి పంట సాగుకు నీటిని విడుదల: సర్పంచ్ శ్రీనివాస్ రావ్



సిర్గాపూర్ జనవరి 07(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని సాకీ చెరువు కింద ఆయకట్టు రైతుల రబీ పంటలకు బుధవారం సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్ తూము ద్వారా నీటిని విడుదల చేశారు. గతవారం రైతులతో జరిగిన సమావేశంలో తీర్మానించిన ప్రకారంగా చెరువు కింద రబీ వరి పంట సాగుకు నీటిని వదిల చేశామని సర్పంచ్ శ్రీనివాస్ రావ్ తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇందులో వార్డు సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాలు-మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

### రోడ్డు భద్రత, నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి

### వెల్దుర్తి ఎస్ఐ రాజు



వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 7 వెల్దుర్తి మండల కేంద్రంలోని కుకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెల్దుర్తి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించి, విద్యార్థులను చైతన్యవంతం చేసేలా పలు కీలక అంశాలపై సలహాలు, సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత, నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమిస్తే జరిగే ప్రమాదాలు, వాటి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, సోషల్ మీడియాలో అప్రమత్తత అవసరం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు.అదేవిధంగా గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కౌమార దశలో ఉన్న విద్యార్థులు తమ ప్రవర్తనలో పాటించాల్సిన నియమాలు, మంచి అలవాట్లు అలవరుచుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతారాం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామపంచాయతీ పాలకవర్గము




కల్హే ర్ 7. జనవరి ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. మండలానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోడి గంగారం ఉపసర్పంచు మహేష్ వార్డు సభ్యులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాలక సీనియర్ నాయకులు సన్మాన కార్యక్రమ నిర్వహించడము జరిగింది కార్యక్రమములో కల్హే ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచయ్య. కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక యువ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనడము జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యానికి సర్పంచ్ కోడి గంగారం గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ. నా చిన్ననాటి చదువును కూడా ఇదే పాఠశాలలో అభ్యసించానని పాటల పాఠశాలకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమాలకు గాని బాటల విషయాలకు సంబంధించిన అవసరాలను తీర్చడానికి ముందుండి విద్యార్థులకు సహాయ సహకారాలు తోటి ఉపాధ్యాయులకు పూర్తి సహకారాలు అందిస్తానని ప్రభుత్వంతో గాని స్థానికంగా సమస్యలు ఉన్న గాని పరీక్షంచు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. విద్యుత్ సౌకర్యం గాని నీటి సౌకర్యం గాని ఆరోగ్యరీత్యా ఏమన్న సమస్యలు ఉంటే వెనువంటని తమ దృష్టికి తేవాలని పాఠశాల యజమాన్యానికి తెలిపారు. పాఠశాలకు విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్న పరిష్కరిస్తానని. విద్యార్థులు కష్టపడి మండలానికి తమ పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్. నవ యువకుడు మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించానని పాఠశాలకు నా వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవి గౌడ్. ఎంఈఓ సురేష్. ప్రధాన ఉపాధ్యాయులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దైవ దర్శనం మోక్షనికి మార్గం

### కేదార్నాథ్ ప్రధాన అర్చకులు శివలింగ స్వామి

### బర్దిపూర్ దత్తగిరి క్షత్ర సందర్శన



జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ ) దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగా లను దర్శించుకుంటే అపారమైన ఆధ్యాత్మిక ఫలాలు కలుగుతాయని శైవ శాస్త్రాలు, పురాణాలు పేర్కొంటున్నాయని, బర్దిపూర్ దత్తక్షత్రంలో ఒకేచోట 12 ద్వాదశ జ్యోతిర్లింగా లు దర్శించుకునే అవకాశం కలగడం మహా అదృష్టమని ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షత్రం కేదార్నాథ్ ప్రధాన అర్చకులు శివలింగ స్వామి అన్నారు. బుధవారం తన తల్లితో కలిసి బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని శివలింగ స్వామి సందర్శించారు. సందర్భంగా దత్తాత్రేయ స్వామి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచవృక్షలు, రేణుకా మాత ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని నక్షత్ర వనాన్ని సందర్శించారు. వారికి ఆశ్రమ పీఠాధి పతి అవధూత గిరి, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ లు ఘనంగా సన్మానించి ఆశీస్సు లు అందించారు. ఈ సందర్భంగా శివలింగ స్వామి మాట్లాడుతూ, ఆలయాల దర్శనం వల్ల మనస్సుకు ప్రశాంతత, ఆత్మ శాంతి, ఆరోగ్యం లభిస్తా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి, నందినీగిరి, అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక చేయూత సీఎం నిధి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





నారాయణఖేడ్ జనవరి 7 (ప్రజా జ్యోతి ) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలువురు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందినందున వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కల్హేర్ మండల కేంద్రానికి చెందిన బెదగం సుధారాణి 48,000 రూపాయలు, మిరా?న్ పేట్ గ్రామానికి చెందిన నీరుడి నందినికి 48,000 రూపాయలు,
ఎర్రకుంట తండాకు చెందిన గమని బాయి కి 22,500 రూపాయలు సంజీవరావుపేట్ గ్రామానికి చెందిన కృష్ణవేణి కి 60,000 రూపాయలు చెక్కును లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి బుధవారం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.....నిరుపేదలకు ఆర్థిక చేయూత సీఎం నిది చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, రవీందర్ నాయక్, సర్పంచ్ భూపాల్, సాయి రెడ్డి,బాలయ్య, సంగప్ప, నరసింహ గౌడ్, సాయిలు, బాలయ్య,రాజు, పండరి, శ్యామ్, సాయిరాం, రమేష్ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ

కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి7 మండల పరిధిలోని కన్నారం గ్రామంలో బుధవారం రోజున గ్రామ సర్పంచ్ కోడూరు రాముల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్ వార్డు మెంబర్లు రేణుక సత్య గౌడ్ లలిత దుర్గయ్య సీఏ శశిరేఖ మహిళా సంఘం అధ్యక్షురాలు శశికళ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## బివి రాజు కళాశాలలో నేషనల్ కాంక్రీట్ కానో పోటీలు

### దేశ వ్యాప్తంగా పాల్గొన్న 34 జట్లు





నర్సాపూర్ (ప్రజాజ్యోతి) నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో బుధవారం విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో కాంపిటీషన్ 2026 రెండవ ఎడిషన్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ పోటీలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 34 జట్లు రిజిస్టర్ చేసుకున్నాయి. ప్రతిష్టాత్మక ఐటిఐ, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీతో పాటు ప్రముఖ అటానమస్ కళాశాల బృందాలు ఈ రేసులో తలపడుతున్నాయి. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్ మరియు తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు తరలివచ్చి తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్టీయూహెచ్ ప్రొఫెసర్ శ్రావణి జ్యోతి ప్రజ్వల చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు ప్రయోగాత్మక ఆలోచన పెంపొందిస్తాయని తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో తీసుకున్న ఈ చరవను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మ ప్రసాద్, ప్రిన్సిపల్ సంజయ్ దుబాయ్, సివిల్ ఇంజనీర్ విభాగాధిపతి కృష్ణారావు, మేనేజర్ పాపిరాజు, సురేష్ వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది

## ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

## మెడికల్ అసోసియేషన్ నూతన భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ



మెదక్ ( ప్రజాజ్యోతి ) జనవరి 07: మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న మెదక్ జిల్లా మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మెడికల్ అసోసియేషన్ కు స్వంత భవనం ఉండటం ద్వారా వైద్యుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ భవనం వైద్యులకే కాకుండా మెదక్ జిల్లా వాసులకు కూడా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితర పాల్గొన్నారు.

# విచ్చలవిడి అధికారాన్ని చాలా ఇస్తున్న వైన్ షాపులు

### అధికారులకు కూడా లొంగని వైనం,,,

### ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్న చోద్యం,,,,

### తాగి పడిపోయిన వారిని రోడ్డుపైన వదిలేస్తున్నారు,,,



**రామయంపేట్, ప్రజా జ్యోతి జనవరి 7** రామాయంపేట పట్టణ పరిధిలోని వైన్ షాపులు విచ్చలవిడి అధికారాన్ని కొనసాగించడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు వైన్ షాపుల పక్కపై 100 మీటర్ల వరకు రేకులను గోడగా అమర్చి ఇతరులకు అంతరాయం కలిగిస్తున్నారని పక్కనున్న షాపుల వాళ్లు ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులు కూడా మందలించిన ఏమాత్రం జంకకుండా తమ చర్యలను సమర్థించుకుంటున్నారు ప్రజా జ్యోతిలో రోడ్డును కూడా కబ్జా చేస్తున్న వైన్ షాప్ అన్న వార్తకు స్పందించిన మున్సిపాలిటీ అధికారులు ఓడుపక్కగా అక్రమంగా నిర్మించిన వైన్ షాప్ బోర్డు ను తొలగించాలని నోటీసులు ఇచ్చారు అయినా కానీ రేకుల గోడను తొలగించకుండా చోద్యం చూస్తున్నారు అలాగే షాపు ముందు తాగి పడిపోయిన కస్టమర్ ను కనీసం సహాయ పడకుండా రోడ్డుపైకి ఈడ్చిపారేసిన ఫోటోలు దర్శనమిస్తున్నాయి ఒక షాపు వద్దనే కాకుండా మరో షాపు వద్ద కూడా రేకుల గోడను నిర్మించి ఇతర దుకాణ వాళ్లకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తూ తమ అధికారాన్ని చలాంచని చూస్తున్నారని ప్రజలు అంటున్నారు అధికారులు మున్సిపాలిటీ అధికారులు కూడా వారిపై కఠిన చర్యలు తీసుకొని రేకులగూడెం తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు